క్లుప్తంగా

రేపు కల్యాణం

రాజంపేట టౌన్ : పట్టణంలోని రీజెన్సీ నలంద స్కూల్‌లో సోమవారం సాయంత్రం 5–55 గంటల నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీవారి భక్తసేవా సమితి ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు సాయంత్రం 3 గంటల నుంచి గీతాపారాయణం, విష్ణుసహస్రనామం, గోవిందనామాలు, శ్రీవారికోలాటం, సంకీర్తనలు ఉంటాయని తెలిపారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొనే వారికి పాసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పాసులు కావాల్సిన వారు 8555818131, 9440883234 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎంపిక

రైల్వేకోడూరు : ఏపీ ఎన్జీవో సంఘం రైల్వేకోడూరు తాలుకా అధ్యక్షుడిగా డాక్టర్ ఓబులేసు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. శనివారం పట్టణంలోని ఎన్జీవో భవనంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎన్నికల అధికారి నిత్యపూజయ్య ఆధ్వర్యంలో నూతన కార్యనిర్వాహక సమావేశం జరిగింది. అలాగే కార్యదర్శిగా రవీంద్రవర్మ, వైస్ ప్రెసిడెంట్‌గా విజయ్‌కుమార్‌ను, జాయింట్ సెక్రటరీగా కిరణ్‌కుమార్‌ను, ఉషారాణి ఉమెన్ జాయింట్ సెక్రటరీగా నియమితులైనట్లు పేర్కొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

ఓబులవారిపల్లె : చిన్నఓరంపాడుకు చెందిన ఉపాధ్యాయుడు శివ జిల్లాస్థాయిలో ప్రదర్శన చూపి శనివారం మండలంలోని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఎంపికైన 2023–24 వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.

ఘనంగా గంధ మహోత్సవం

సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం దిగువపేటలో వెలసిన శ్రీహజరత్ ఖాదర్‌వలీ గంధ మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ట్రాక్టర్‌లో పూల చాందిని అలంకరించి ఖాదర్‌వలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జెండాను శ్రీ హజరత్ ఖాదర్‌వలీ దర్గాలో ప్రతిష్టించారు.

ఐక్యతకు ప్రతీక ఉరుసు

నందలూరు(రాజంపేట) : హిందూ ముస్లిం సోదరుల ఐక్యతకు ప్రతీకలు ఉరుసు మహోత్సవాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. శనివారం టంగుటూరులో హజరత్ ఖాదర్ వల్లి 467 ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ ఉరుసు మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి దర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

గాలివీడు : రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తోందని వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, గాలివీడు సర్పంచ్ లక్ష్మిదేవమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గాండ్ల బజార్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాసులు, బీసీ సంఘం అధ్యక్షులు చెంద్రాయుడు, రాజా, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి పలు సమస్యలు

ఓబులవారిపల్లె : మంగంపేట ఏపీఎండీసీ అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న నిర్వాసిత కుటుంబాల ఉద్యోగులు పర్మినెంట్ చేయాలని ఉద్యోగులు సీఎంను విన్నవించారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి ప్రభుత్వ కొరముట్ల శ్రీనివాసులతో కలిసి విన్నవించారు. ట్రైనీ, అవుట్‌సోర్సింగ్ పద్దతిలో పనిచేస్తున్నారని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

పుల్లంపేట: పుల్లంపేటలోని ఎస్‌బీవీడీ సభా పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్టీయూ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ స్టడీ మెటీరియల్స్ పదోతరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఈఓ తిరుమలరావు తెలియజేశారు. ఉపాధ్యాయులు మురళీరెడ్డి, వరదారెడ్డి, భాను, రమణమూర్తి పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మన్సూర్

గాలివీడు: మండల వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మన్సూర్ నియమితులయ్యారు. బోరెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన మన్సూర్ పార్టీలో చురుగ్గా ఉన్నారు. పదవీ రావడంపై ఎమ్మెల్యేకి కృతజ్ఞతలను తెలియజేశారు.

నాగరాజు సేవలు మరువలేనివి

గాలివీడు : ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నాగరాజు నాయక్ సేవలు మరువలేనివని ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ2 శ్రీనివాసులు అన్నారు. బదిలీపై వెళ్లిన నాగరాజును శనివారం సన్మానించారు.

సమస్యలపై దృష్టి సారించాలి

గాలివీడు : ప్రజా సమస్యలపై మండల స్థాయి అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ తెలిపారు. శనివారం ఆమె ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. వైస్ ఎంపీపీ యదుభూషణరెడ్డి మాట్లాడారు. ఎంపీడీఓ శేఖర్ నాయక్, తహసీల్దార్ దైవాదీనం, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

ఒంటిమిట్ట : ఏకశిలానగరి ఒంటిమిట్టలోని కోదండపాణి కోవెల వైకుంఠ శోభను సంతరించుకుంది. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దశరథరాముడు ఉత్తర ద్వారం వద్ద గరుడ వాహనంపై భక్తులకు అభయమిచ్చాడు. ఈ సందర్భంగా రాముల వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. శనివారం వేకువ జామున 4 గంటలకు కోవెల ఉత్తర గోపురం ద్వారాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామలక్ష్మణ సమేత మూల వరులకు ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు, అర్చకులు శ్రావణ్ కుమార్, మనోజ్ కుమార్, పవన్ కుమార్ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, విష్ణు సహస్రనామార్చనలు, ఆదిత్య హృదయం, తిరుప్పావై పఠనంతో పూజలు నిర్వహించి 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం గరుడ వాహనంపై ఆశీనులైన కోదండ రాముడు గోవింద నామస్మరణల మధ్య వైభవంగా ఊరేగి, భక్తులను కటాక్షించారు. టీటీడీ వారు తెచ్చిన బంగారు శటారుతో ఉత్తర ద్వారం ద్వార కోవెలకు వచ్చిన భక్తులకు అర్చకులు ఆశీర్వాదాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిప్యూటి ఈఓ నటేష్ బాబు, ఆలయ ఇన్‌స్పెక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి పర్యవేక్షించారు.

భక్తులకు ఘనంగా అన్నదానం

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని నూతనంగా ప్రారంభించిన టీటీడీ వారి అన్నప్రసాద వితరణ కేంద్రంలో శనివారం ఉదయం నుంచే ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, పసుపులేటి సుబ్బరాయుడు నిర్వహణలో దాదాపు 15 వేల మందికి ప్రత్యేకమైన అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఎంకేఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్థికసాయంతో పుష్పాలంకరణ సుందరంగా చేశారు. దగ్గరుండి పుష్పాలంకరణ చేయించిన ఎంపీటీసీ నారాయణ రెడ్డి, పసుపులేటి సుబ్బరాయుడుని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే మేడా

రెండవ అయోధ్యగా పేరుగాంచి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాన్ని వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి దర్శనం చేసుకున్నారు.

నందలూరు(రాజంపేట): ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజాము నుంచే భక్తులు ఉత్తర ద్వారా దర్శనం ద్వారా సౌమ్యనాథస్వామని దర్శించుకున్నారు. క్యూలైన్లు భక్తులతో పూర్తిగా నిండిపోయాయి. పలువురు వృద్ధులు, చిన్నపిల్లల తల్లులు వేచి ఉండలేక, తొక్కిసలాటకు గురై వెనుదిరిగి వెళ్లారు. మరికొందరు నీరసబడి సొమ్మసిల్లి పడిపోవడంతోపాటు గాయాలపాలయ్యారు. రాజంపేట మండలం, మునక్కాయపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీదేవి తలకు రక్తగాయం అయ్యింది. సౌకర్యాలు కల్పించడంలో టీటీడీ దేవస్థానం వారు పూర్తిగా విఫలమయ్యారని భక్తులు ఆరోపించారు.

ఏకాంతంగా తులసి అర్చన

శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయంలో సౌమ్యనాథస్వామిని శ్రీ పాంచరాత్ర ఆగమోక్తంగా తులసి అర్చన యాగశాలలో ఏకాంతంగా నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయం

చిట్వేలి: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శనివారం కేఎస్ అగ్రహారంలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది.మండల నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు భక్తులకు అన్ని వసతులు కల్పించారు.

చిన్నమండెం : వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని చాకిబండ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి దశావతార వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణం మహోత్సవంలో ఏపీ ఫైబర్ నెట్ ఎండీ మధుసూదన్ రెడ్డి చాకిబండ గ్రామాల ప్రజలే కాకుండా వండాడి, మల్లూరు, దిగువగొట్టివీడు గ్రామాల ప్రజలు కూడా భారీగా తరలివచ్చారు.

వైకుంఠ ద్వారం ద్వారా మహావిష్ణువు దర్శనం

సంబేపల్లె : మండలంలోని మహావిష్ణువు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడివకమ్మపల్లె వెంకన్నఆలయం, తిరుమలరాయి గుట్టపై వెలసిన తిరుమలేశుని ఆలయాలలో శనివారం ఉదయం నుంచి వైకుంఠ ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : పెనగలూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి ఉత్తరం వైపు నుండి ప్రవేశద్వారం ఏర్పాటు చేసి వెంకటేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో గల చెరువు కట్టపై వెలసిన శ్రీ వీరాజంనేయ స్వామి ఆలయం వద్ద అన్నదాన కమిటీ వారి ఆధ్వర్యంలో దాతల సహాయంతో భక్తులకు అన్నదానం, చెక్క భజన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.

వైభవంగా సీతా రామలక్ష్మణుల గ్రామోత్సవం

సిద్దవటం : మండలం లోని పార్వతీపురంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం సీతా రామలక్ష్మణుల ఉత్సవ మూర్తులను గ్రామ ప్రజలు వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

లక్కిరెడ్డిపల్లి : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు హరీష్ స్వామి, కమిటీ సభ్యులు ప్రసాద్‌లు ఎంపీపీ కుటుంబ సభ్యులను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

అన్నదానం

ఓబులవారిపల్లె : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని చిత్తూరు జిల్లాలోని అప్పాయికుంట వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఓబులవారిపల్లె సర్పంచ్ జయపాల్ రెడ్డి అన్నదానం చేశారు.

ప్రత్యేక పూజలు

పుల్లంపేట : పుల్లంపేట మండలంలోని శ్రీ పర్వతవర్థినీ శాంతిలింగేశ్వరస్వామి ఆలయం, అనంతంపల్లిలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం, దళవాయిపల్లిలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, తిరుమలయ్యగారిపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు చేరుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు మండలంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలలో వైభవంగా పూజలు నిర్వహించారు. శనివారం పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పోటెత్తారు. ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో స్వాములవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

పూజలు అందుకున్న శ్రీ మహావిష్ణు

రామాపురం : మండలంలోని బండపల్లి సమీపంలోనే కంభరాయునిగుట్టపై వెలసిన శ్రీ మహా విష్ణు దేవాలయంలో ఉదయం నుంచి అభిషేకాలు, పూజలు, హోమాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి ఆ గ్రామ సర్పంచ్ భారతి, ఆంజనేయులురెడ్డి, బసమ్మల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.





ఒంటిమిట్ట: ఉత్తర ద్వారం వద్ద భక్తులకు అభయమిస్తున్న కోదండ రాముడు ... ఉత్తర ద్వారం వద్ద స్వామి దర్శనానికి వేచి ఉన్న భక్తులు



ప్రత్యేక అలంకారంలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి



రాజంపేట: తులసి అర్చనను అందుకున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథస్వామి



పెనగలూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రామాపురం : ప్రత్యేక అలంకరణలో ఆంజనేయ స్వామి



సంబేపల్లె: ప్రత్యేక అలంకారంలో స్వామి,అమ్మవారు



చిట్వేలి: శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు



చిన్నమండెం మండలంలో ప్రత్యేక అలంకారంలో దశావతార వేంకటేశ్వరస్వామి



సిద్దవటం: పార్వతీపురంలో ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



ఒంటిమిట్ట: ఎమ్మెల్యే మేడాను సత్కరిస్తున్న డిప్యూటీ ఈవో

'ఆడుదాం ఆంధ్రా'కు సర్వం సిద్ధం

రాజంపేట టౌన్ : ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను సంక్రాంతి సందడిని తలపించేలా నిర్వహిస్తామని ఆర్డీఓ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడానికి ఆర్డీఓ నేతృత్వంలో శనివారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయ సిబ్బందికి, వలంటీర్లకు క్రీడాపోటీలపై ఇవ్వాల్సిన శిక్షణ గురించి ఆర్డీఓ అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సమన్వయంతో పనిచేసి ఎక్కడ కూడా చిన్నపొరపాటు అన్నది కూడా లేకుండా ప్రశాంత వాతావరణంలో పోటీలను విజయవంతం చేయాలని ఆర్డీఓ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమీషనర్ జనార్దన్‌రెడ్డి, ఎంపీడీఓ ఫణిరాజకుమారి, ఎంఈఓ కొండూరు రఘునాథరాజు, ఎస్.షామీర్‌బాషా పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేస్తున్న ఆర్డీఓ రామకృష్ణారెడ్డి

ఆడుదాం ఆంధ్రపై అవగాహన

ఒంటిమిట్ట: మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ఆడుదాం ఆంధ్రపై శనివారం ఎంపీడీవో రెడ్డయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

పెరటికోళ్ల పెంపకం లాభదాయకం

సంబేపల్లె : పెరటికోళ్ల పెంపకం లాభదాయకమని ఐసిఐసిఐ ఫౌండేషన్ అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ అధికారిణి రాజేశ్వరి అన్నారు. ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంబేపల్లె మండలంలో మొటుకువాండ్లపల్లె దళితవాడ, నడిమిరాజువారిపల్లె దళితవాడ, ఆవులవాండ్లపల్లె, ఊరగాయగుట్టపల్లె, చిన్నకోడివాండ్లపల్లె, కొత్తపల్లక్ష బిడికి, రెడ్డిమల్లువారిపల్లెలలోని ఎస్సీ, ఎస్టీలు భూములు లేని పేదలకు, వికలాంగులు, ఒంటరి మహిళలకు నాటు కోళ్లను పంపిణీ చేశారు. ఒక్కొక్క కుటుంబానికి 11 కోళ్లను (ఒక కోడి బరువు సుమారు ఒక కిలో) పంపిణీ చేశారు. కమ్యునిటీ పెసిలిటేటర్లు సుప్రియ, అనూష, ధరణేశ్వరీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఐసిఐసిఐ ఫౌండేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఐసీఐసీఐ ఫౌండేషన్ వారు అందజేసిన పెరటి కోళ్లతో పేదలు

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సిద్దవటం: మండల కేంద్రమైన సిద్దవటంలోని శ్రీసాయి హైస్కూల్‌లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిద్దవటం దిగువపేట లోని గ్రేస్ ప్రార్థనా మందిరం పాస్టర్ యోహాన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులందరినీ వారి పాపముల నుంచి విముక్తి కలిగించడానికి ఏసూప్రభువు దివినుంచి భువికి దిగివచ్చారన్నారు. అందుకే మనందరం ఆయన జన్మదినోత్సవం రోజును క్రిస్మస్ పండుగను జరుపుకుంటున్నామని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఆయన ఏస్తు ప్రభువు ప్రార్థనా గీతాలను పాడుతూ ప్రార్థనలు చేశారు. పాఠశాల కరస్పాండెంటు వెంకటసుబ్బయ్య, పాఠశాల హెచ్ఎం రేవతి పాల్గొన్నారు.



రామాపురం: కేక్ కట్ చేస్తున్న అధికారులు

రామాపురం : ముందస్తు క్రిస్మస్ వేడుకలను శనివారం ఎంపీడీవో హైదర్‌వల్లి ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాలతో మెలగాలని ఆయన తెలిపారు.ఈపీఆర్‌డీ ఉషారాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాల డిస్‌ప్లే బోర్డు ఏర్పాటు

పుల్లంపేట: పుల్లంపేట మండలం,అప్పయ్యరాజుపేట గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలబోర్డు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వైఎస్సార్ సిపి కన్వీనర్, అప్పయ్యరాజుపేట ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తాక్ హాజరై డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శులు కె ముత్తయ్య, పి పెంచలయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగన్ పాలన ఒక స్వర్ణయుగం

- సామాజికి సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయాలి
- రాయచోటి రూరల్ మండల వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి: రాష్ట్రంలో జగనన్న పాలన ఒక స్వర్ణయుగంలా సాగుతోందని వైఎస్‌ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని దశరథరామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన రాయచోటి రూరల్ మండల వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. స్టేట్ సివిల్ సప్లైస్ స్టేట్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌సీపీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెప్పిన దానికన్నా ఎక్కువగా సంక్షేమం, అభివృద్ధి పనులు చేసిందన్నారు. చేసిన అభివృద్ధి చూపిస్తూ, సంక్షేమాన్ని వివరిస్తూ ధైర్యంగా ప్రజలను ఓట్లు అడిగే హక్కు వైఎస్‌ఆర్‌సీపీకి ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా నెరవేర్చిన చరిత్ర వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీదేనన్నారు. రాయచోటిలో అభివృద్ధి జరిగింది అంటే నాడు వైఎస్‌ఆర్ హయాంలోనూ, నేడు జగన్ పాలనలోనే జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గుర్తుండేలా భవనాలకు భూకేటాయింపులు

శిబ్యాల దగ్గర ఏపీఐఐసీకి వెయ్యి ఎకరాలను త్వరలో కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఇంటిగ్రేడ్ కలెక్టరేట్‌కు 90 ఎకరాలు, పీజీ సెంటర్ యూనివర్శిటీ కోసం 60 ఎకరాలు, అనుబంధంగా మరో 40 ఎకరాలు సేకరిస్తున్నామన్నారు. కేంద్రీయ విద్యాలయం కోసం 5 ఎకరాలు, నగరవనం కోసం 80 ఎకరాలు, క్రికెట్, స్పోర్ట్స్ విలేజ్ కోసం 29 ఎకరాలు, శిల్పారామం కోసం 12 ఎకరాలు, ఎస్పీ బంగ్లా కోసం 1.5 ఎకరాలు, స్టేట్ గెస్ట్ హౌస్ కోసం 2 ఎకరాలు, డీఎస్పీ క్యాంప్ ఆఫీస్ కోసం ఒక ఎకరా, సిరికల్చర్ కార్యాలయ ఆవరణంలో నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కోసం కేటాయించడం, జిల్లా పరిషత్ కోసం 10 ఎకరాలు, టీటీడీ కళ్యాణ మండపం కోసం 1.5 ఎకరాలు, షాదీఖానా కోసం 1.5 ఎకరాలు, పట్టణంలో నిరుపేదల ఇళ్ల కోసం నారాయణరెడ్డిపల్లె వద్ద ఒకే చోట 250 ఎకరాలు, ఎంఐజీ లేఔట్, ఆర్డీఓ ఆఫీస్ కోసం 90 ఎకరాలు, గువ్వలచెరువు ఘాట్ వద్ద ఏకో టూరిజంకు కూడా భూములను కేటాయించి అభివృద్ధి పనులను చేపట్టడం ఒక రికార్డ్‌గా చెప్పుకోవచ్చన్నారు. టీడీపీ పాలనలో రాయచోటిలో చెప్పుకునేందుకు శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటీ లేదని విమర్శించారు.



పార్టీ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

28న రాయచోటిలో జరిగే బీసీ సాధికారిక బస్ యాత్రను జయప్రదం చేయాలి

బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని సీఎం జగన్ నిరూపించారని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 28న రాయచోటిలో జరిగే బీసీ సాధికారిక బస్‌యాత్రను జయప్రదం చేయాలని కార్యకర్తలు, నాయకులను శ్రీకాంత్‌రెడ్డి కోరారు.

20 వేల పక్కాగృహాలు... నియోజకవర్గ పరిధిలో నాలుగన్నరేళ్ల పాలనలో 20 వేల పక్కాగృహాలు మంజూరయ్యాయని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. 92 జగనన్న కాలనీలు నిర్మితమవుతున్నాయన్నారు. జడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్ధారెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీలు ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బోరెడ్డి నారాయణరెడ్డి, విశ్వనాధనాయుడు, రామమోహన్‌నాయుడు, ఆంజనేయులునాయుడు, సర్పంచులు తిరుపాల్‌నాయుడు, దివానే, నాగేశ్వర, వెంకటేష్, నాయకులు కసిరెడ్డి వెంకటనరసింహారెడ్డి, రఘురామిరెడ్డి, శ్యామత్, కోఆప్షన్ ఖాదర్‌బాషా, మాజీ ఎంపీటీసీలు గంగిరెడ్డి, రమేష్‌రెడ్డి, నాయకులు రాజారెడ్డి, ఖాదర్‌వలీ, ప్రతాప్‌రెడ్డి, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుల నియామకం

రాయచోటి టౌన్ : వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన యువజన విభాగం మండల అధ్యక్షులను నియమిస్తూ ఆదేశాలు వచ్చాయి. రాయచోటి టౌన్ వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడిగా షేక్. ఇంతియాజ్, చిన్నమండెం మండలం అధ్యక్షుడిగా సయ్యద్ అజారుద్దీన్, గాలివీడు మండల వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడిగా ఎం.వెంకటరామిరెడ్డి, లక్కిరెడ్డిపల్లె మండల వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడిగా అంపాబత్తిన రమేష్, సంబేపల్లె మండలం వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడిగా జి. హరీష్‌కుమార్‌రెడ్డిలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఓబులవారిపల్లె : నియోజకవర్గంలోని చిట్వేలి–పెనగలూరు మండలాల యువజన విభాగం అధ్యక్షులను శనివారం సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామకాలను పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. చిట్వేలి మండలానికి సంబంధించి యువజన విభాగం అధ్యక్షుడిగా నవీన్, పెనగలూరు మండలం వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా దిలీప్ కుమార్ రెడ్డిని నియమించినట్లు పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది.

రాజంపేట వాకర్స్ క్లబ్‌కు అవార్డు

రాజంపేట : రాజంపేటలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిన రాజంపేట వాకర్స్ క్లబ్(302) రాష్ట్ర స్థాయిలో బెస్ట్ అవార్డును దక్కించుకుంది. ఈ మేరకు వాకర్స్ ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ రాష్ట్ర ప్రతినిధి వైఎస్సార్ సీనియర్ నేత కొండూరు శరత్ కుమార్‌రాజు శనివారం ఇక్కడి విలేకర్లకు తెలిపారు. విశాఖపట్నంలోని ఆర్‌కే బీచ్ సమీపంలో ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఇంటర్‌నేషనల్ వాకర్స్ క్లబ్ 32వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ రాజంపేట ప్రతినిధులు చేజెర్ల సుబ్రమణ్యంరాజు, కోనేటి రవి, అమ్మినేని వెంకటయ్య, పెంచలయ్య, సుబ్బరామరాజు, కొమ్మి రామచంద్రయ్య, వెంకటరాజు, అమర్, సురేష్‌రాజు, మోహన్‌రాజు, గిరిధర్‌రెడ్డి, నలికిరిరెడ్డయ్య, శంకర్‌రాజు, జయచంద్రరాజు, రవి, శంకరనాయుడు పాల్గొన్నారని తెలిపారు.



బెస్ట్ అవార్డు అందుకుంటున్న రాజంపేట వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

రైతులే దేశానికి వెన్నెముక

రైల్వేకోడూరు అర్బన్: రైతులే దేశానికి వెన్నుముక అని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వైఎస్సార్ హార్టికల్చర్ కళాశాలలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నకు అండగా నిలిచేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలన్నారు. జెట్పీటీసీ రత్నమ్మ, సుబ్రమణ్యం, ఎంపీటీసీ బండారు మల్లిఖార్జున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఏఏబీ చైర్మన్ సుకుమార్‌రెడ్డి